క్లుప్తంగా

హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉండాలి



గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉండి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలో లైట్ మోటార్స్ వెహికల్స్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గ్యార్మీ వేడుకల్లోఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ సయిద్, సీపీఐ దామరచర్ల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, వినోద్ నాయక్, అస్గర్‌అలీ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

వేములపల్లి : మండలంలోని మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం బంజారా మహిళా సొసైటీ ఆర్గనైజర్ డాక్టర్ ఆనంద్, హరిప్రియల ఆధ్వర్యంలో నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, హెచ్‌ఎం సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, సైదులు, ప్రసన్న పాల్గొన్నారు.

వరి ధాన్యానికి మద్దతు ధర అందించాలి

వేములపల్లి : ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర లభించేలా అధికారులు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గత సీజన్‌లో సన్న ధాన్యానికి రూ.2700 నుంచి రూ.3వేలు ధర పలకగా ప్రస్తుతం కేవలం రూ.2200 నుంచి రూ.2300 వరకే మిల్లర్లు ధర చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, వడ్డెగాని సైదులు, పఠాని శ్రీను, పుట్ట సంపత్ పాల్గొన్నారు.

చోరీ కేసులో ఏడాది జైలు

పెద్దఅడిశర్లపల్లి : దొంగతనం చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ దేవరకొండ అడిషనల్ జేఎస్ సీఎం రాజ్‌విందర్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు తెలిపారు. పెద్దఅడిశర్లపల్లి మండలంలోని రంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గజ్జెల సుధాకర్‌రెడ్డి ఇంట్లో జనవరిలో దొంగతనం జరుగగా గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడు కత్తి రవికుమార్ గుంటూరు జిల్లా నర్సరావుపేట వాసిగా గుర్తించి అతడిని పట్టుకొని కోర్టులో హాజరు పర్చగా ఏడాది జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని శిక్ష పడేలా చేసిన గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు, కోర్టు కానిస్టేబుల్ శేఖర్‌లను కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్య అభినందించారు.

కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

దేవరకొండ : రంగారెడ్డి జిల్లా అకాడమీ హైలేట్ స్కూల్ ఈనెల 1 నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్‌లో సత్తా చాటిన విద్యార్థులను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవన్‌లో మంగళవారం అధ్యక్షుడు ఎన్‌వీటీ అభినందించారు. అండర్ 14 విభాగంలో ప్రథమస్థానంలో సమన్వి సాయి, ప్రశాంత్ గోల్డ్‌మెడల్స్ సాధించారు. అండర్-17విభాగంలో రెండో స్థానంలో కిట్టు, రాజు సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షీల్డ్, సర్టిఫికెట్స్, మెడల్స్‌ను సభ్యులతో కలిసి అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, వెంకన్న, వేణుగోపాల్, మహేష్, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయంలో కార్తీక మాసం వ్రతాలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేటలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవారం కార్తీక మాసంలో భాగంగా ఏకాదశి శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ పాండే వేద మంత్రోత్సవాల మధ్య శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ వ్రతాలకు పట్టణ పరిసరాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, గంధం సైదులు, పద్మ, శోభారాణి, కిరణ్, ధనలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అటకెక్కిన తడి, పొడి చెత్త సేకరణ

- వేర్వేరుగా చెత్త సేకరించడంలో విఫలం
- ప్రజల్లో కొరవడిన అవగాహన
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



మిర్యాలగూడలో చెత్త సేకరిస్తున్న ఆటో

మిర్యాలగూడ టౌన్ : తడి పొడి చెత్త సేకరణ వేర్వేరుగా సేకరించాలన్న ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతోంది. ఈ మేరకు అవగాహన కల్పించడం మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు విఫలం అవుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రతి ఇంటికి రెండు డబ్బాలు పంపిణీ చేశారు. మొదట్లో వేర్వేరుగా సేకరించినా క్రమేణా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. చాలామంది ఇళ్లతో చెత్త నిల్వ చేసేందుకు డబ్బాలు లేకుండా పోయాయి. గతంతో చెత్త సేకరణకు వాహనాల్లో రెండు అరలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొంత మంది ఇంటి యాజమానులు ఇప్పటికీ తడి,పొడి చెత్తను వేర్వేరుగా ఇస్తుండగా మరి కొంత మంది మాత్రం వేరు చేయకుండానే రెండు కలిపి ఒకే డబ్బాలో వేసి ఇస్తున్నారు. చెత్తను సేకరించే ఆటోలు, ట్రాక్టర్లు కూడా వేర్వేరు చెత్తను వేసుకోవాల్సి ఉండగా అంతా ఒకే దగ్గర కుమ్మరించి తరలిస్తున్నారు, డి చెత్తలో కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు, అట్టాలు వెంటనే తీసుకొని మిగితావి డంపింగ్ యార్డుకు తరలిస్తుండగా మరికొంత మంది ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ల డ్రైవర్‌లు మాత్రం అన్ని కలిపి తీసుకెళ్తున్నారు. ప్రధానంగా తడి చెత్తను వర్మీ కంపోస్ట్ చేయాల్సి ఉండగా అది చేయడం లేదు. దీంతో గుట్టలు గుట్టలుగా పెరుకుపోతోంది.

చెత్తతో నిండిన డంపింగ్ యార్డు

చెత్తను నిల్వ చేసే చోటు లేకపోగా ఉన్న డంపింగ్ యార్డు ప్రమాదకరంగా మారింది. కనీసం బయోమైనింగ్ అయినా చేపడితే బాగుండేది. కనీసం ఆ ప రిస్థితి ఈ డంపింగ్ యార్డులో లేదు. వేసవీ కాలంలో పొగలు రావడంతో ఆ ప్రాంతాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఇప్పటికీ చెత్త కాలుతునే ఉంటుంది.

నిలిచిన సేంద్రియ ఎరువుల తయారీ

తడి చెత్తను ఆకు పచ్చని రంగు డబ్బాలో, పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి ఇంటింటికి వచ్చే ఆటో, ట్రాక్టర్లకు వచ్చే కార్మికులకు అందించాలి. ఆటోలకు సైతం రెండు అరలను ఏర్పాటు చేశారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువులను తయారు చేయడం, పొడి చెత్తను వేరు చేసి కార్మికులు విక్రయించే పనులను చేస్తుండేవారు. కానీ ప్రస్తుతం ఆ ప్రక్రియ అమలు కావడం లేదు.

అవగాహన కల్పిస్తాం



మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త వేరు చేయు విధానంపై త్వరలోనే స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతాం. అదే విధంగా మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనదారులకు తడి, పొడి చెత్త వేరు చేసే విధంగా చర్యలు చేపడతాం. ఈ విషయంపై వాహనదారులకు కూడా అవగాహన కల్పిస్తాం. ప్రజలు కూడా వార్డుల్లోకి వచ్చే వాహనాలలో తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి.

– వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పోలీస్ మెగా వైద్యశిబిరాన్ని సందర్శించిన ఎస్పీ



వైద్యులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ, దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందికి మిర్యాలగూడ పట్టణంలోని ఎంవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ఆస్పత్రి, అపోలో, మెడికేర్, మెడికల్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మెగా హెల్త్ సందర్శించి సిబ్బందికి జరుగుతున్న వైద్యపరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ వైద్యపరీక్షలు చేయాలని, పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులను సైతం అందించాలని సూచించారు. ఈ క్యాంపులో 292మంది పోలీసులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు కరుణాకర్, పి.నాగార్జున, వీరబాబు, సాగర్ సీఐ బీసన్న, డిండి సీఐ ఎస్.సురేష్ తో పాటు రెండు సబ్ డివిజన్ పోలీసులున్నారు.

మధ్యాహ్న భోజన చార్జీలు పెంచాలని ధర్నా



సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల మధ్యాహ్న భోజన చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. అనేక పోరాటాల తరువాత సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచారని, కాని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జైళ్లలో ఉన్న ఖైదీలకు రూ.87లతో మూడు పూటల భోజనం పెడుతున్నారని, కానీ దేశ భవిష్యత్‌ను కార్చే విద్యార్థులకు రూ. పదిల లోపు భోజనం ఎలా పెడుతారని ప్రశ్నించారు. అనంతరం సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్ర సైదానాయక్, రమేష్, జగన్, న్యూమాన్, వీరన్న, దత్తు, అఖిల్, బన్నీ, గణేష్, ప్రసన్న, కవిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న యూనియన్ సభ్యులు

హాలియా : త్రిపురారం మండల కేంద్రానికి ఇటీవల నిర్వహించిన రోడ్డు ప్రమాదంలో హాలియా పట్టణానికి చెందిన గుర్కా బహదూర్ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు హాలియా లైట్ మోటార్స్ వెహికిల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సహకారంతో సేకరించిన రూ. 25,300లను నగదును మంగళవారం బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా హాలియా లైట్ మోటార్ వెహికిల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న నిరుపేద గుర్కా కుటుంబానికి ఆదుకునేందుకు తమ వంతుగా సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మాధవరం నరేందర్‌రావు, బొంగరాల ఏసురాజు, మైనంపాటి సంతోష్‌రెడ్డి, తోకల శివ, మధునాయుడు, పెరిక సురేష్, అశోక్‌చారి, శోభన్, నరేష్, కోటి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు బీసీలందరూ సహకరించాలి

మిర్యాలగూడ టౌన్ : సమగ్ర కుటుంబ సర్వేకు బీసీలందరూ సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన సర్వేను రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుకునే విధంగా మాట్లాడటం సరైందికాదన్నారు. ఈ కులగణన పూర్తయితే బీసీల జనాభా బయటపడుతుందన్నారు. ఎన్యుమరేటర్లు అడిగిన ప్రతి ఒక్కదానికి బీసీలందరూ సరైనా సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి దుర్గయ్య, భూపతి నరేష్, శేఖర్ ఉన్నారు.

అధికారులపై దాడిగా చిత్రీకరించడం సరికాదు

మిర్యాలగూడ : వికారాబాద్ జిల్లా లగచర్ల వద్ద ఫార్మా కంపెనీ కోసం భూముల కొనుగోలుకు ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల ఆగ్రహాన్ని కొందరు అధికారులపై జరిగిన దాడిగా చిత్రీకరించడం సరికాదని ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రామచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంత రైతులు నిరసనలు, ధర్నాలు చేయడం వల్ల గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడిందని, ముందస్తు చర్యలు లేకుండా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ పేరిట రైతులతో శాంతియుతంగా కాకుండా రెచ్చగొట్టే రీతిలో వ్యవహరించడంతో రైతుల కొంత ఆగ్రహానికి గురయ్యారని, దీంతో గిరిజన లంబాడీలు కలెక్టర్‌పై దాడికి దిగినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన గిరిజన రైతులపై ప్రభుత్వంపెట్టిన కేసులను ఎత్తివేయాలని, సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబునాయక్, ఆంగోతు హాతీరాంనాయక్, అజ్మీరా శ్రీనునాయక్, సైదానాయక్, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్ : వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్, అదనపు కలెక్టర్, కాడా ప్రత్యేక అధికారిపై దాడిని ఖండిస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ, అడవిదేవులపల్లి తహసీల్దార్లు ఎన్. హరిబాబు, సురేశ్‌కుమార్‌లుమాట్లాడారు. అధికారులపై కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో పాటు వాహనాలను ధ్వంసం చేయడం విచారకరంగా ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎ.కల్పన, ఆర్ఐలు బాణావత్ సత్యనారాయణ, ఠాగూర్ రామకృష్ణ, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, జూనియర్ అసిస్టెంట్లు సైదానాయక్, మృధుల, అనిత, సంధ్యా, తిరుమలేష్, భాషా, కళ్యాణ్, సైదులు, సిబ్బంది సత్య, అశోక్‌లతో పాటు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కాశయ్యకు నివాళి



హాలియా : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : తిరుమలగిరి(సాగర్) మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లాల కాశయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం చింతలపాలెం గ్రామంలో బాధిత నివాసానికి వెళ్లి కాశయ్య మృతదేహంపై నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీలు నర్సింహ, అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ కాశయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బీవీ రమణరాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుండాల రవి, నాయకులు బుజ్జి నాయక్, కృష్ణ యాదవ్, కొండల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

త్రిపురారం : మండలంలోని లోక్యాతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ధనావత్ స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ట్రైకార్ మాజీ మాజీ చైర్మన్ ఆలిండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లు వేర్వేరుగా లోక్యాతండాలో స్వామి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ధనావత్ హనుమంతు నాయక్, సుశీల్ నాయక్, దనావత్ కాంతారావు, దన్ను నాయక్, దనావత్ వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కొండమల్లేపల్లి : రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే వరి ధాన్యంలో తేమశాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలని అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని పెండ్లిపాకల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. తాలు లేని వరి ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని, తేమ శాతం వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు లోడ్ చేసి పంపించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట డీటీఎస్‌ఓ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, సీఈఓ తిరుపతిరెడ్డి, ఏఈఓ మాధురి, కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.

రెండో రోజు హోరాహోరీగా జోనల్ స్థాయి క్రీడలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జోనల్ అధికారిణి విద్యారాణి



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

డిండి : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో (బాలికలు) నిర్వహిస్తున్న పదో జోనల్ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం హోరాహోరీగా కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో విద్యార్థినులు తమ నైపుణ్యాన్ని చాటుతున్నారు.రెండో రోజు సాగిన క్రీడా పోటీలకు హాజరైన జోనల్ అధికారిణి విద్యారాణికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ప్యాలరీ, సెల్ఫీ పాయింట్, వేస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన అద్భుతమైన మోడల్స్‌ను చూసి ఆమె విద్యార్థులను అభినందించారు. క్రీడా పోటీలు నిర్వహిస్తున్న సమయంలో కలుసుకున్న విద్యార్థులతో తమ స్నేహభఋవాన్ని పెంచుకొని తమ సీనియర్లు ఎలాగైతే గురుకులాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారో అదేబాటలో నడవడానికి ప్రతి ఒక్క విద్యార్థి కృషిచేయాలని ఆమె కోరారు. క్రీడాకారులతో కలిసి పలు క్రీడలను ఉల్లాసంగా కాసేపు ఆడుతూ ఆమె వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ శిరీష, జోనల్ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జ్యోతిర్మయి డీఈలు, పీఈటీలు పాల్గొన్నారు.

తైక్వాండో చాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్



బంగారు పతకాన్ని అందుకుంటున్న జునేనా ఖుల్సుమ్

మిర్యాలగూడ టౌన్ : మధ్య ప్రదేశ్‌లోని విదిశా జిల్లాలో ఈనెల 8నుంచి 12 వరకు నిర్వహించిన 68వ నేషనల్ స్కూల్ స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్‌లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన జునేరా ఖుల్సుమ్ తెలంగాణ ప్రాతినిధ్యం వహించి బంగారు పతకం గెలుచుకుంది. పట్టణానికి చెందిన సాధిక్ అలీ, ఫర్హానాబేగంల కుమార్తె జునేరా ఖుల్సుమ్ అశోక్‌నగర్‌లోని ఎస్‌ఆర్‌డీజీ స్కూల్‌లో 6వ తరగతి చదువుతుంది. మధ్య ప్రదేశ్‌లోని విదిశా జిల్లాలో నిర్వహించిన అండర్-14 విభాగంలో తైక్వాండోలో ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాకే మొదటి సారిగా బంగారు పథకాన్ని సాధించిందని తైక్వాండో కోచ్ యూనిస్ మాలిక్ తెలిపారు. తమ కుతూరు జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి బంగారు పథకాన్ని సాధించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం కూడా అభినందించింది.

సర్వేకు ప్రజలు సహకరించాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి కోరారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించారు.

అంగన్‌వాడీ, పల్లె దవాఖాన తనిఖీ



పల్లె దవాఖాన తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ

చింతపల్లి : మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్‌లోని పల్లె దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికం తనిఖీ చేశారు. పల్లె దవాఖానలో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు సేవలందించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, పిలలకు అందుతున్న సేవల గురించి వాకబు చేశారు. గర్భిణులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి అని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని, లేకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎం హెచ్ ఓ కేస రవి,వైద్యాధికారి వంశీ కృష్ణ,సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

లా ఎన్‌ఫోర్స్‌మెంట్ వైల్డ్ లైఫ్ మానిటరింగ్‌పై శిక్షణ



శిక్షణలో పాల్గొన్న ఫారెస్ట్ అధికారులు

నాగార్జునసాగర్ : కంబాలపల్లి, దేవరకొండ, నాగార్జునసాగర్ అటవీశాఖ రేంజ్‌లలోని అధికారులకు, సిబ్బందికి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ వైల్డ్‌లైఫ్ మానిటరింగ్(వన్యప్రాణుల సంరక్షణ అమలు, పర్యవేక్షణ)పై సాగర్‌లోని అటవీశాఖ కార్యాయలంలో మంగళవారం వైల్డ్ లైఫ్ స్టడీస్ బెంగళూరు వారు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్‌పై అమైండ్‌మెంట్ యాక్ట్ 2023 (సవరణల చట్టం 2023) పై ఏ విధంగా వైల్డ్‌లైఫ్ కేసులను చేధించాలి అనే అంశాలను లాయర్ తిరుపతి వివరించారు. 1972 వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ (వన్య ప్రాణుల సంరక్షణ చట్టం)లో వచ్చిన మార్పులు, 2023 చట్టం ప్రకారం నేరం చేసినట్లు గుర్తిస్తే ఏ విధంగా కేసులు నమోదు చేయాలో వివరించారు. ఈ శిక్షణలో ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సంగీత, దేవరకొండ, కంబాలపల్లి, నాగార్జునసాగర్ ఫారెస్ట్ రేంజ్ అధికారులు డిప్యూటీ రేంజర్లు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్‌క్యాంపు వాచర్లు పాల్గొనగా సెంటర్ ఫర్ వైల్డ్ స్టడీస్ నుంచి అధికారులు తిరుపతి, బెంజమన్, బాపురెడ్డిలు పాల్గొన్నారు.

వరి కోతలు రెండు రోజులు ఆపేలా చూడాలి

- సబ్ కలెక్టర్‌కు విన్నవించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు



సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ : మిల్లుల్లో దిగుమతి చేసుకోని డ్రై చేయడానికి వీలులేనంత ధాన్యం వస్తుండడంతో వారానికి ఒకటిరెండు రోజులు వరికోతలకు సెలవు ఇప్పించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌ను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వారం రోజుల నుంచి సన్నధాన్యం మిల్లులకు అధికంగా వస్తున్నప్పటికీ దిగుమతి చేసుకుంటున్నామని, ప్రస్తుతం మిల్లుల్లో ఉన్న సైలోలు పూర్తిగా పచ్చి బియ్యంతో నిండాయన్నారు. అవి అలాగే ఖాళీ కాకుండా ఉంటే పూర్తిగా డీస్ కలర్, డ్యామేజీ వచ్చి బియ్యం పనికిరాకుండా అయి మిల్లర్లు పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మిల్లర్ల ఇబ్బందులను గుర్తించి సైలోల ధాన్యం ఖాళీ చేసి తిరిగి నింపడానికి కనీసం ఒకట్రెండు రోజుల సమయం పడుతుందని, ఆ సమయంలో రైతులు ధాన్యం తీసుకొచ్చినట్లయితే దిగుమతి చేసుకోలేక రైతుల నుంచి వివాదాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి వరికోతలు వారానికి ఒకట్రెండు రోజులు ఆపే విధంగా చర్యలు తీసుకోని రైస్ మిల్లర్లు నష్టపోకుండా చూడాలని ఆయన సబ్ కలెక్టర్‌ను కోరారు.

16న కలెక్టరేట్ ముట్టడి

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 16న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడిని చేపడుతున్నట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. జీడయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్ల ముట్ట డిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలగాని వెంకటేష్, నాయకులు సతీష్, రాజు, సైదయ్య, మహేష్, వెంకన్న, ప్రసన్న, నాగేశ్వర్ రావు, జానీ, గోపి, క్రాంతి, గోవిందు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



జి. కోమలి మైత్రీ

మిర్యాలగూడ టౌన్ : ఖమ్మంలో ఈనెల 15, 16వ తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువున్న జి. కోమలి మైత్రీ ఎంపికైనట్లు ఆ పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా విద్యాశాఖ-క్రీడా విభాగం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో అండర్-14, అండర్-17 బాలబాలికల ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ జట్లను ఎంపిక చేశారు. ఈ పోటీలకు ఉమ్మడి నల్ల గొండ జిల్లా నుంచి కోమలి మైత్రీ పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన కొమలిమైత్రీని వారు ప్రత్యేకంగా అభినందించారు.

నెట్‌బాల్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీఈటీ

నాగార్జునసాగర్ : ఈనెల 8, 9, 10తేదీల్లో నెట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో స్థానిక సెయింట్‌జోసెఫ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారు. గెలుపొందిన క్రీడాకారులను ఆ పాఠశాల యాజ మాన్యం మంగళవారం అభినందించింది. ఈపోటీలో బాలికల జట్టు మొదటి స్థానంలో నిలువగా, బాలుర జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. బాలికల జట్టులో బి.కీర్తన, ఎండీ సభానూర్, జె.సుష్మవిరాజ్, రిజ్వీనా, బి.కరుణ, పి.మహేశ్వరి, ఆర్ సింధు, పూజ, ఎస్‌కె.మహేష్, దీక్షితులు ఉండగా, బాలుర జట్టులో వెంకటసాయి, పృథ్వీరాజ్, నిఖిలేష్, మోహన్‌స్వరూప్, నజీబ్, పవన్‌కుమార్‌లు ఉ న్నారు.